## పాఠశాల బస్సులను తరచూ తనిఖీ చేయాలి



పాఠశాల యజమానులతో మాట్లాడుతున్న జిల్లా రవాణా శాఖ అధికారులు

కామారెడ్డి, సెప్టెంబర్ 21 : జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో పాఠశాలల యజమానులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇటీవల స్కూల్ బస్సులో జరిగిన ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ సమావేశం నిర్వహించామన్నారు. ప్రతి పాఠశాల యజమాని బస్సులను తరుచూ తనిఖీ చేసుకుంటూ ఉండాలని సూచించారు. ఎప్పటికప్పుడు తగిన మరమ్మతులు చేసుకోవాలని చెప్పారు. సమావేశంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్టీసీ మెకానిక్స్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపొద్దు**



మాచారెడ్డిలో బస్సులను తనిఖీ చేస్తున్న అధికారులు

మాచారెడ్డి, సెప్టెంబర్ 21 : ఫిట్‌నెస్ లేని పాఠశాలల బస్సులను నడుపొద్దని మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పాల్వంచ, మాచారెడ్డి మండలాల్లో ఉన్న పాఠశాలల బస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బస్సుల్లో ఫైర్‌సేఫ్టీ ఉండాలని, ఫస్ట్‌ఎయిడ్ కిట్‌తో పాటు పార్కింగ్ లైట్లు, ఎప్పటికప్పుడు బ్యాటరీని పరిశీలించాలని సూచించారు. ఫిట్‌నెస్ లేని బస్సులు నడిపితే చర్యలు తీసుకుంటామని, రవాణా శాఖ నిబంధనలు పాటించాలని అన్నారు. బస్సు డ్రైవర్లకు పలు సూచనలు చేశారు.

## 23 నుంచి ఖోఖో పోటీలకు ఎంపిక

కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 21 : కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ఈ నెల 23 నుంచి బాలబాలికలకు (అండర్–14, 17 విభాగం) ఖోఖో పోటీలకు ఎంపిక చేయనున్నట్లు ఖోఖో జిల్లా ఇన్‌చార్జి, వ్యాయామ ఉపాధ్యాయుడు మధుసూదన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం అండర్–14 విభాగంలో, మంగళవారం అండర్–17 విభాగంలో బాలబాలికల సెలక్షన్ ఉంటాయన్నారు. ప్రతి పాఠశాల నుంచి నలుగురు విద్యార్థులు పాల్గొనాలని, అర్హులైన వారు ఒరిజినల్ బోనాఫైడ్‌తో 23వ తేదీలోగా జడ్పీహెచ్‌ఎస్ గర్గుల్ పాఠశాలలో రిపోర్ట్ చేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9494259901 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

# రైతులకు అందుబాటులో ఉండాలి

### పంటలను పరిశీలించిన డీఏవో



బుడ్మి శివారులో తెగుళ్లు వ్యాపించిన పంటలను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్

బాన్సువాడ రూరల్, సెప్టెంబర్ 21 : పంటలకు తెగుళ్లు సోకుతున్న తరుణంలో ఏవోలు, ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉండాలని జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ అన్నారు. బాన్సువాడ మండలం బుడ్మి గ్రామంలో ఎండాకు తెగుళ్లు సోకిన వరి పంటను ఆయన ఏఈవో రాణి, రైతులతో కలిసి శనివారం పరిశీలించారు. పంటలకు ఎండాకు తెగుళ్లు సోకి ఎండిపోవడంతో నివారణకు రైతులకు పలు సూచనలు చేశారు. పంటలకు తెగుళ్లు సోకినప్పుడు రైతులు వ్యవసాయాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అన్నారు. పంట నమోదు వివరాల గురించి ఏఈవోను అడిగి తెలుసుకున్నారు.

**వరి పంట పరిశీలన**

బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్, దేశాయిపేట్, ఇబ్రహీంపేట్, రాంపూర్, బోర్లం, జక్కల్‌దాని తండా, బోర్లం క్యాంపు తదితర గ్రామాల్లో వరి పంటకు తెగుళ్లు సోకి నష్టం వాటిల్లుతున్నది. ఈ నేపథ్యంలో ఏఈవో కావ్యశ్రీ సోమేశ్వర్ గ్రామ శివారులో తెగుళ్లు సోకి ఎండిపోతున్న వరి పంటలను శనివారం పరిశీలించారు. తెగుళ్ల నివారణపై రైతులకు పలు సూచనలు చేశారు. వరి పంటలకు ఎండాకు తెగుళ్లు లక్షణాలు కన్పించిన వెంటనే నత్రజని ఎరువులు వేయడం నిలిపి వేయాలని సూచించారు. తెగుళ్ల నివారణకు రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు మందులు వాడాలని ఆమె సూచించారు.

## పరుగు పందెంలో అకితకు కాంస్య పతకం



విద్యార్థిని అకితను అభినందిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు

కామారెడ్డి, సెప్టెంబర్ 21 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతన్న విద్యార్థిని అకిత హైదరాబాద్‌లో నిర్వహించిన అథ్లెటిక్స్ పరుగు పందెంలో కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా కళాశాలలో ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, అధ్యాపకులు అకితను శనివారం అభినందించారు. పదో తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ మైదానంలో 3 వేల మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థానం సాధించింది. ఎన్‌సీసీ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, ఇన్‌చార్జి పీడీ శ్రీనివాస్‌రావు, అకడమిక్ కో ఆర్డినేటర్ విశ్వ ప్రసాద్ పాల్గొన్నారు.

**రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ**

రామారెడ్డి, సెప్టెంబర్ 21: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఉప్పల్‌వాయి సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ప్రవీణ్, ఉదయ్ కిరణ్, భానుప్రసాద్, గౌతమ్ ప్రతిభ చూపి పతకాలు సాధించారు. దీంతో ప్రిన్సిపాల్ శివరామ్, వైస్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, కోచ్ సురేశ్, పీపీ రాజారత్నం, పీఈటీ మహేశ్ వారిని అభినందించారు.



అథ్లెటిక్స్‌లో గెలుపొందిన పతకాలతో విద్యార్థులు

## లో వోల్టేజీ నివారణకు చర్యలు



రిజిస్ట్రేషన్ పత్రాలను ఏడీఏకు అందజేస్తున్న రైతులు, గ్రామస్తులు

భిక్కనూరు, సెప్టెంబర్ 21 : లో వోల్టేజీ నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ ఏడీఈ కిరణ్ చైతన్య తెలిపారు. మండలంలోని కాచాపూర్ గ్రామంలో అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ చేసిన భూమి పత్రాలను గ్రామస్తులు ఆయనకు శనివారం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామంలో విద్యుత్ సమస్య ఉండడంతో మరో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇందుకోసం స్థలం లేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు ఆలస్యమైందన్నారు. శివసాగర్ బీడీ కంపెనీ వారు రెండు గుంటల స్థలం ఇచ్చేందుకు ముందుకు రావడంతో త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్, సిద్ధాగౌడ్, మాజీ ఉప సర్పంచ్, గ్రామస్తులు నందాగౌడ్, కిష్టారెడ్డి శ్రీనివాస్, గాల్ రెడ్డి, భూపతి, రాజిరెడ్డి, దుబ్బ రాజం, బాపురెడ్డి రాములు, దేవయ్య, భూపాల్‌రెడ్డి, మురళిమోహన్‌రెడ్డి, శివసాగర్ బీడీ కంపెనీ యాజమన్యం, తదితరులు పాల్గొన్నారు.

### సభ్యత్వ నమోదు

కామారెడ్డి/మాచారెడ్డి, సెప్టెంబర్ 21 : కామారెడ్డిలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార అధ్యక్షతన సీనియర్ సిటిజన్స్, వ్యాపారస్తులతో నిర్వహించిన సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని మాట్లాడారు. 39వ వార్డులో సభ్యత్వ నమోదు చేశారు. మాచారెడ్డిలోని 38వ బూత్‌లో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే హాజరై కార్యకర్తలతో మాట్లాడారు.

### ఈ నెల 30 వరకు దూర విద్య ప్రవేశాల గడువు

కామారెడ్డి, సెప్టెంబర్ 21 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ దూర విద్య డిగ్రీ మొదటి సంవత్సరం బీఏ, బీఎస్సీ, బీకాంలో ప్రవేశాల కోసం గడువు ఈ నెల 30వ తేదీ వరకు ఉన్నదని కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఇంటర్, ఓపెన్ ఇంటర్, పాలిటెక్నిక్, ఐటీఐ లేదా ఏదైనా 10+2, డిప్లొమా, ఇంటర్ సమానమైన దానిలో పాసైన వారు అర్హులని తెలిపారు. మిగతా వివరాలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాలను లేదా 7382929695 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

### దరఖాస్తు చేస్తుకోవాలి

కామారెడ్డి, సెప్టెంబర్ 21 : నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకానికి దరఖాస్తు చేస్తుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అధికారిణి రజిత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేషనల్ ఓవర్సీస్ స్కార్‌షిప్ పథకం కింద 2024–25 సంవత్సరానికి విదేశాల్లో ఉన్నత విద్యానభ్యసించాలనుకునే పేద షెడ్యూల్డ్ కులాలు, సంచార, సెమీ సంచార తెగలు, భూమిలేని వ్యవసాయ కార్మికులు, సాంప్రదాయ కళాకారులతో సహా అట్టడుగు వర్గాలకు చెందిన, తక్కువ ఆదాయం ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విద్యార్థులు జీఆర్‌ఈ/జీఏఏటీ లేదా టోఫెల్/ఐఈఎల్‌టీఎస్‌లో అర్హత స్కోర్‌తో పాటు డిగ్రీలో 60 శాతం మార్కులు ఉండాలని తెలిపారు. విద్యార్థి కు టుంబ సంవత్సర ఆదాయం రూ.8 లక్షలకు మించరాదని సూచించారు. సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 45 రోజుల పాటు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆన్‌లైన్‌లో http://nosmsje.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

### 'ఓటరు జాబితా'పై సమావేశం



మాట్లాడుతున్న డీఎల్పీవో నాగరాజు

నిజాంసాగర్, సెప్టెంబర్ 21: ఓటరు జాబితాపై మండల కేంద్రంలో శనివారం సమావేశం నిర్వహించారు. డీఎల్పీవో నాగరాజు పాల్గొని ఓటరు లిస్టుపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఎంపీవో అనిత, పంచాయతీ కార్యదర్శులు, బీఎల్వోలు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేయాలి

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 21: ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలకు సూచించారు. గోపాల్‌పేట, చీనూర్, మేజర్‌వాడీ గ్రామాల్లో శనివారం పార్టీ కార్యకర్తల సమావేశాలను నిర్వహించారు. గ్రామాల్లోని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫాగింగ్ యంత్రం వితరణ

లింగంపేట, సెప్టెంబర్ 21: హైకోర్టు న్యాయవాది వితరణ చేసిన ఫాగింగ్ యంత్రాన్ని లింగంపేట మైనార్టీ సెల్ నాయకులు శనివారం ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన పలువురు ఇటీవల డెంగ్యూ, చికున్ గున్యా, మలేరియా జ్వరాల బారిన పడ్డారు. ఈ విషయాన్ని స్థానిక మైనార్టీ సెల్ నాయకులు హైకోర్టు న్యాయవాది మొయిన్ అహ్మద్ ఖాద్రీ దృష్టికి తీసుకెళ్లారు.
దీంతో ఆయన స్పందించి రూ.లక్ష వెచ్చించి ఫాగింగ్ యంత్రాన్ని కొనుగోలు చేసి లింగంపేట గ్రామ పంచాయతీకి అందజేశారు. దానిని స్థానిక నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు న్యాయవాదికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఫతీయొద్దీన్, షాదుల్లా, గులాం, అఫ్రోజ్, అర్షాద్, మహ్మద్, జావిద్, ఖయ్యూం, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ సభ్యత్వ నమోదు



సభ్యత్వం తీసుకుంటున్న లింగంపేట తహసీల్దార్ నరేందర్

లింగంపేట, సెప్టెంబర్21: లింగంపేటలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పలువురితో సభ్యత్వం చేయించారు. తహసీల్దార్ నరేందర్‌తోపాటు ఉద్యోగులు సభ్యత్వాన్ని స్వీకరించారు. టీఎన్జీవోస్ ఎల్లారెడ్డి తాలూకా అధ్యక్షుడు మహిపాల్, కార్యదర్శి చరణ్, సభ్యులు రాజాగౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు రోగులకు అందుబాటులో ఉండాలి

### బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి



జుక్కల్ ప్రభుత్వ దవాఖానలో రోగితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్

బిచ్కుంద, సెప్టెంబర్ 21: ప్రభుత్వ దవాఖానలో వైద్యులు అందుబాటులో ఉంటూ రోగులకు సేవలను అందించాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. జుక్కల్ మండల కేంద్రంలో ఆమె శనివారం సుడిగాలి పర్యటన చేపట్టారు. ప్రభుత్వ దవాఖానను సందర్శించి రికార్డులను పరిశీలించారు. దవాఖానకు వచ్చే రోగుల సంఖ్య, అందుబాటులో ఉన్న మందుల వివరాలను వైద్యులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పలువురు రోగులతో మాట్లాడారు. అనంతరం బీసీ బాలికల, ఎస్సీ వసతి గృహాలను సందర్శించి, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. కేజీబీవీలోని విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఆమె వెంట తహసీల్దార్ హిమబిందు, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**పోడు పట్టాలు ఇవ్వాలని వినతి..**

రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు సురేశ్‌గొండ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయిని జుక్కల్‌లో కలిసి వినతిపత్రం అందజేశారు. జుక్కల్ మండలంలోని బస్వాపూర్, ఖండేబల్లూర్, కౌలాస్, కేమ్రాజ్ కల్లాలి, వజ్రఖండి, మైలార్, సావర్‌గావ్ తండా, బంగారుపల్లి, మైబాపూర్, గుండూర్, కంఠాలి తదితర గ్రామాల్లో 40 ఏండ్లుగా పంటలు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎల్లారెడ్డి ఎంపీడీవో లక్ష్మి



సదాశివనగర్‌లో కంపోస్ట్‌షెడ్‌ను పరిశీలిస్తున్న డీపీవో

ఎల్లారెడ్డి రూరల్/ నిజాంసాగర్/ లింగంపేట/ రామారెడ్డి, సెప్టెంబర్ 21: గ్రామాలను శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను అధికారులు శనివారం పర్యవేక్షించారు. ఆయా గ్రామాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు.
గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఎల్లారెడ్డి ఎంపీడీవో లక్ష్మి సూచించారు. మండలంలోని మల్లయ్యపల్లి గ్రామాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలో తిరుగుతూ.. ప్రజలకు స్వచ్ఛతపై అవగాహన కల్పించారు. ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని తెలిపారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి రాజయ్య, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎం ఉన్నారు.
నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి, వెల్గనూర్ గ్రామాల్లో చేపడుతున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను ఎంపీడీవో గంగాధర్ పరిశీలించారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.
లింగంపేట మండలంలోని ఎక్కపల్లి గ్రామంలో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఎంపీవో మల్హరీ పరిశీలించారు. గ్రామంలో దోమల నివారణ చర్యలు తీసుకోవడంతోపాటు డ్రైనేజీలను శుభ్రం చేయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను వివరించారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని విద్యార్థులతో ప్రమాణం చేయించారు. గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం పంపిణీ రికార్డులు, నిల్వలను పరిశీలించారు. ఆయనవెంట పంచాయతీ కార్యదర్శితోపాటు ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ ఉన్నారు.
సదాశివనగర్ గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి(డీపీవో) శ్రీనివాస్‌రావు సందర్శించారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. తాగునీటి ట్యాంక్, కంపోస్ట్ షెడ్‌ను పరిశీలించి కార్యదర్శికి పలు సూచనలు చేశారు. ఆయనవెంట ఎంపీవో సురేందర్‌రెడ్డి, ఏపీఎం రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి మాధవీలత తదితరులు ఉన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరీ

### ఏడు తులాల బంగారం, రూ.లక్ష నగదు అపహరణ



వివరాలు సేకరిస్తున్న పోలీసులు

గాంధారి, సెప్టెంబర్ 21: తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగిన ఘటన గాంధారిలో చోటుచేసుకున్నది. ఎస్సై ఆంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని కుమ్మరిగల్లీలో నివసించే కుమ్మరి రంజిత్ కుటుంబీకులు గురువారం ఇంటికి తాళం వేసి వేములవాడకు దైవదర్శనం కోసం వెళ్లారు. శుక్రవారం సాయంత్రం ఇంటికి చేరుకోగా.. తలుపులు తెరిచి ఉండడంతోపాటు ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువా తలుపులు తెరిచి ఉండడంతో చోరీ జరిగినట్లు గుర్తించారు. బీరువాలోని ఏడు తులాల బంగారం నగలతోపాటు రూ.లక్ష నగదును దుండగులు అపహరించుపోయినట్లు రంజిత్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఘటనా స్థలాన్ని సదాశివనగర్ సీఐ సంతోష్‌కుమార్ పరిశీలించారు. సీఐ మాట్లాడుతూ.. ప్రజలు ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లినప్పుడు స్థానిక పోలీసుస్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. చోరీకి పాల్పడిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

### సదాశివనగర్ మండల పరిషత్ కార్యాలయంలో..

రామారెడ్డి, సెప్టెంబర్ 21: సదాశివనగర్ మండల పరిషత్ కార్యాలయంలో చోరీ జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్సై బి.రంజిత్ శనివారం వెల్లడించారు. ఈనెల 13న తేదీన సిబ్బంది విధులను ముగించుకొని మండల పరిషత్ కార్యాలయానికి తాళం వేసి వెళ్లారు. సెలవుల అనంతరం వచ్చి చూడగా.. కార్యాలయంలోని బ్యాటరీ, మానీటర్ కనిపించలేదు. దీంతో పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

### విద్యుత్ సరఫరాలో అంతరాయం

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 21: మండల కేంద్రం గోపాల్‌పేటలో రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. శనివారం ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడింది. కొత్తగా స్తంభాలను ఏర్పాటుచేస్తుండడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

**వెంటనే కావలెను**
★అనఘా లక్ష్మి షాపింగ్ మాల్‌లో పర్మినెంట్‌గా పనిచేయుటకు 1) సూపర్వైజర్స్ (M/F) అర్హత: డిగ్రీ, 2) అనుభవం గల ఎలక్ట్రీషియన్ అర్హత: (డిప్లమా ఎలక్ట్రిషన్) & 3) కంప్యూటర్ ఆపరేటర్ (M/F) అర్హత: ఇంటర్/డిగ్రీ, ఆసక్తి గలవారు వెంటనే ID ప్రూఫ్, ఫోటోతో నేరుగా సంప్ర||: అనఘా షాపింగ్ మాల్, R.P రోడ్, NZB.
NTZ-334454

**వెంటనే కావలెను**
★వ్యవసాయరంగంలో అనుభవం మరియు డ్రోన్ స్ప్రే యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించి ఒప్పించగలిగే నైపుణ్యం కలిగిన ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ప్రదేశం: సంగారెడ్డి, కామారెడ్డి, సం|| సెల్: 9032527297
NTZ-334401

**వెంటనే కావలెను**
★Small/Medium తరహా DGCA సర్టిఫికేట్ కలిగి ఉండి 1 సంవత్సర అనుభవం కలిగిన అగ్రిడ్రోన్ పైలట్ కావలెను. విద్యార్హత ఇంటర్మీడియట్ / డిగ్రీ కలిగినవారు సంప్రదించండి సెల్: 9032527297
NTZ-334402

**PASSPORT LOST**
★I, KOTHI NARSA REDDY S/o LAXMA REDDY R/o H.no: 2-13/2, Vill: Ramadugu, Mdl:Dharpally, Dist: Nizamabad. నాయొక్క పాస్‌పోర్ట్ నెం. E6407433 గలది రామడుగు నుండి ధర్పల్లికి బైక్ పై వెళ్ళుతుండగా మార్గమధ్యలో పోయినది. ఎవరికైన దొరికినచో సం|| సెల్: 9440007656
NTZ-340295

**CHANGE OF NAME**
★I, DYAWARSHETTY DAMODHAR S/o. DYAWAR SHETTY LAXMAN (Old Name) Changed my Name as DYAVARISHETTY DAMODHAR S/o. DYAVARISHETTY LAXMAN (New name) R/o. H.No.1-44/1, Vill: Donkal, Mdl: Morthad, Dist. Nizamabad
NTZ-340294

**CHANGE OF NAME**
★I, KAVITHA DYAWARSHETTY W/o. DYAWAR SHETTY DAMODHAR (Old Name) Changed my Name as DYAVARISHETTY KAVITHA W/o. DYAVARISHETTY DAMODHAR (New name) R/o. H.No.1-44/1, Vill: Donkal, Mdl: Morthad, Dist. Nizamabad
NTZ-340294

**CHANGE OF NAME**
★I, SHALA VANAJA W/O. SHALA NARSAIAH, R/o. H.No. 3-132/11, Chepur, Armoor, (D) Nzb. Changed my Surname/Name as ERAVATHRI VANAJA W/o. ERAVATHRI NARSAIAH.
NTZ-334457

**CHANGE OF NAME**
★I, KURAPATI NAGAMANI D/O KURAPATI BHOOMAIAH (Old name) Changed My Name As BAISA RAMADEVI W/o Baisa Srinivas (New name) R/o H.No: MIG-1-18, New APHB Colony, Vinayak nagar, Town & Dist, Nizamabad.
NTZ-6082

**WANTED**
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

**BUSINESS OFFER**
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/– ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై విద్యార్థులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న కో–ఆర్డినేటర్

లింగంపేట, సెప్టెంబర్21: మండలంలోని భవానీపేట, పోల్కంపేట గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై శనివారం అవగాహన కల్పించారు. ఉమెన్స్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 8 నుంచి పదో తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు వేర్వేరుగా అవగాహన కల్పించారు. కౌమార దశలో వచ్చే మార్పులను వివరించారు. కో–ఆర్డినేటర్లు నిహారిక, సాయిబాబా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 21: పాఠశాల శుభ్రత, అభివృద్ధికి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు సహకరించాలని మల్లయ్యపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విశ్వనాథం కోరారు. పాఠశాలలో శనివారం ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దసరా సెలవులు వస్తున్నందున, సెలవుల్లో విద్యార్థుల ప్రణాళిక, విద్యార్థుల కుటుంబ సభ్యుల పర్యవేక్షణపై పలు విషయాలను వివరించారు. పాఠశాలలోని ఓ గదిలో గుర్తు తెలియని వ్యక్తులు రెండు పర్యాయాలు మూత్రవిసర్జన చేశారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఎంపీడీవో లక్ష్మి, ఉపాధ్యాయుడు షాకీర్, పంచాయతీ కార్యదర్శి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

### రైతు సమస్యలపై 23న ధర్నా

లింగంపేట(తాడ్వాయి), సెప్టెంబర్21: రైతు సమస్యలపై తాడ్వాయిలో ఈనెల 23వ తేదీన సోమవారం నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సహకార సంఘం చైర్మన్ కపిల్‌రెడ్డి కోరా రు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం షరతులు లేకుండా రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడంతోపాటు వరి క్వింటాలుకు ఐదు వందల రూపాయల బోనస్ అందించాలన్నారు. రైతు భరోసా డబ్బులు చెల్లించలేదని, విజయ డెయిరీలో పాలుపోసే రైతులకు డబ్బులు బకాయి ఉన్నాయని తెలిపారు. పాల డబ్బులు వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఆయనవెంట రైతు సంఘం నాయకులు ఉన్నారు.